తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
30 జనవరి 2025
సంపుటి : 219
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో

# "తరంగాలు దినపత్రికది ప్రత్యేక స్థానం"





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**-తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్-2025 ను ఆవిష్కరించిన కలెక్టర్**

**వరంగల్ ప్రతినిధి, జనవరి29,తరంగాలు:**
నిజాలను నిర్భయంగా రాస్తూ... ప్రజా సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తరంగాలు దినపత్రిక కృషి చేస్తోందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.హన్మకొండలోని కలెక్టర్ కార్యాలయంలో తరంగాలు దినపత్రిక ఎడిటర్ గడ్డం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా చేతుల మీదుగా తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్-2025 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనతి కాలంలోనే ఉన్నది ఉన్నట్లుగా రాసి ప్రజలలో మంచి పేరును తరంగాలు దినపత్రిక సొంతం చేసుకుందన్నారు.పత్రికలు సామాజిక బాధ్యతతో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని అన్నారు.అనంతరం తరంగాలు దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
30 జనవరి 2025
సంపుటి : 219
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఇస్రో ప్రయోగాలకు వందనం

- వందో రాకెట్ ప్రయోగం విజయవంతం
- నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15
- హర్షాతిరేకం వ్యక్తంచేసిన ఇస్రో ఉద్యోగులు

**తిరుపతి,**
ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహకరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ -మిగతా 2 లో

# మహాకుంభ మేళాలో భారీ విషాదం

### తొక్కిసలాటలో కనీసం 20మంది మృత్యువాత





- మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు
- చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన
- భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
- తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం
- అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు

**ప్రయాగ్‌రాజ్,**
గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి -మిగతా 2 లో





## ఏపీ శకటంకి మూడో స్థానం

- మొదటి రెండు స్థానాల్లో యూపీ, త్రిపుర శకటాలు

**-న్యూఢిల్లీ**
76వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఏటికొప్పాక బొమ్మలు- పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలతో కూడిన ఆంధ్రప్రదేశ్ శకటం మూడో స్థానంలో నిలిచింది. మొదటి రెండు స్థానాల్లో ఉత్తరప్రదేశ్, త్రిపుర రాష్ట్రాలకు చెందిన శకటాలు నిలిచాయి. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రి శాఖ గణతంత్ర దినోత్సవ -మిగతా 2 లో



## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ,**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఈ నెల 30న జరగనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. -మిగతా 2 లో




## టెన్త్ విద్యార్థులకు స్నాక్స్

- ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం
- ఉత్తర్వులు విడుదల

**హైదరాబాద్**
రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత -మిగతా 2 లో

# దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ




- సమగ్ర కులగణనపై ఇంటింటి సమగ్ర సర్వే సక్సెస్
- రెండ్రోజుల్లో ముసాయిదా నివేదిక
- ఫిబ్రవరి 2న క్యాబినెట్ సబ్ కమిటీకి అందజేత
- అధికారులు, ఉద్యోగులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్**
సమగ్ర కులగణనపై రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమగ్ర కులగణనపై సీఎం సమీక్షా సమావేశం -మిగతా 2 లో

## ఆందోళన కలిగిస్తున్న ట్రంప్ నిర్ణయాలు



- ఉద్యోగుల సంఖ్యను తగ్గించే యత్నాలు
- బై అవుట్‌ను ప్రకటిస్తూ మెమో విడుదల

**వాషింగ్టన్,**
ఎన్న నిర్ణయాలు ఆందళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ట్రంప్ సర్కారు బైఅవుట్‌ను ప్రకటించింది. ఈమేరకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఒక మెమో వెలువడింది. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమాణాలు, ప్రవర్తన, అనుకూలతలను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఒక ఈమెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాల ను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఓ నిర్ణయానికి రావాలని దానిలో వెల్లడించారు. ఉద్యోగాలు మానేద్దామని అనుకొని -మిగతా 2 లో



## వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత

- జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అభివృద్ధికి సహకారం
- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్
- వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన స్పీకర్

**రాజేంద్రనగర్**
ప్రభుత్వం వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని శాసన సభ స్పీకర్ గడ్డం -మిగతా 2 లో




## మోగిన ఎన్నికల నగారా

- పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్.. 27న ఎన్నికలు

**హైదరాబాద్,**
తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper

# మహాకుంభ మేళాలో భారీ విషాదం

(మొదటి తరువాయి)

సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకులు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

# ఇస్రో ప్రయోగాలకు వందనం

(మొదటి తరువాయి)

వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మంగళవారం మీడియాకు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఇస్రో తన వందో ప్రయోగాన్ని బుధవారం ఉదయం ప్రయోగించింది. శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6-23 గంటలకు రాకెట్‌ని ప్రయోగించింది. రెండవ లాంఛ్ ప్యాడ్ నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇస్రోకి ఇది వందవ రాకెట్ ప్రయోగం. కాగా డాక్టర్ నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక ఇది మొదటి ప్రయోగం. కాగా ఈ ప్రయోగం విజయవంతమైంది. ఈ ఏడాది ఆరంభంలోనే నింగిలో రెండు ఉపగ్రహాలని డాకింగ్ ద్వారా రెండు కలిపి ఇస్రో సత్తా చాటింది. ఈ ఏడాది మరో రెండు డాకింగ్ ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపనుంది. అతిత్వరలో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం బుధవారం ఉదయం సరిగ్గా 6.23 గంటలకు ఈ-15 రాకెట్‌ని ప్రయోగించారు. రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఉఃక్ష ఆర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో ఆనందం వెల్లివెరిసింది. భారత భూభాగంపై సముద్ర తీరానికి 1500 కి.మీ మేర మెరుగైన నావిగేషన్ సిస్టం అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యం. అమెరికా తరహాలో జీపిఎస్, వ్యవసాయం, అత్యవసర సేవలు, విమానాల రవాణా, మొబైల్ లొకేషన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచ దేశాలకు మన దేశకీర్తిని ఇస్రో మరోసారి చాటింది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వీ.నారాయణన్ మాట్లాడుతూ.. ప్రయోగం జరిగిన 19 నిమిషాల 10 సెకండ్ల రాకెట్ ప్రయాణం తరువాత ఉపగ్రహం కక్షలోకి చేరుకుందన్నారు. ఉపగ్రహం 10 ఏళ్ళ పాటు అంతరిక్షం నుంచి నావిగేషన్ సేవలు అందిస్తుందని, ఈ ప్రయోగ విజయం భారత దేశానికి ముఖ్యమైన మైలు రాయి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఇస్రో ప్రయోగించిన వందవ రాకెట్ కావడంతో ప్రత్యేకత సంతరించుకుందని.. ఇస్రో విశిష్ట ప్రయోగాల అభివృద్ధిలో సతీష్ ధావన్, ఏపీజే అబ్దుల్ కలామ్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు తన 100 ప్రయోగాల ద్వారా 548 శాటిలైట్‌లను కక్ష్యల్లోకి ప్రవేశపెట్టిందని డాక్టర్ వీ.నారాయణన్ పేర్కొన్నారు.

## వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత

(మొదటి తరువాయి)

ప్రసాద్‌కుమార్ అన్నారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా, వడ్లకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాలని అమలు చేస్తున్నట్టు వివరించారు. ఏడాదికి వ్యవసాయ రంగానికి సుమారు 50 వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని బుధవారం స్పీకర్ సందర్శించారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో ప్రసంగించారు.

తన సొంత జిల్లాలో ఉన్న ఈ విశ్వవిద్యాలయం అంటే తనకెంతో అభిమానం అన్నారు. తన జిల్లా పరిధిలోని తాండూర్ కందికి భౌగోళిక గుర్తింపు లభించి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడం సంతోషదాయకం అన్నారు. ఈ గుర్తింపు వెనక ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కృషి ఎంతో ఉందన్నారు. సమర్థులు, మేధావి అయిన ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నేతృత్వంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం మరింత ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయం భూములు, ఆస్తుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అందుకు తాను పూర్తిగా సహకరిస్తానని చెప్పారు. విశ్వవిద్యాలయానికి సంబంధించి నిధులు, నియామకాలు, బోధన బోధనేతర సమస్యల గురించి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఉపకులపతిని తీసుకొని ముఖ్యమంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. గత పాలకుల అస్తవ్యస్త పరిపాలన వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. గత పాలకులు చేసిన అప్పులు, వడ్డీలు ప్రస్తుత ప్రభుత్వానికి తలకు మించిన భారం అయిందన్నారు. అయినా అన్నిటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రైతులకు అధిక మొత్తం నిధులు కేటాయిస్తూ, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందిస్తున్నామన్నారు.

ఉపకులపతిగా నియమితులైన కొన్ని నెలల్లోనే ఆల్దాస్ జానయ్య విశ్వవిద్యాలయ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని స్థానిక శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అభినందించారు. సవాళ్లను అధిగ మిస్తూ విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు.

## ఆందోళన కలిగిస్తున్న ట్రంప్ నిర్ణయాలు

(మొదటి తరువాయి)

ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు. కొవిడ్ తర్వాత చాలామంది ఉద్యోగులు రిమోట్ విధానంలో పని చేస్తున్నారు. తాజాగా వారు వారానికి ఐదు రోజులు ఆఫీసులకు రావాలని ట్రంప్ సర్కారు తేల్చిచెప్పింది. ఈ కార్యాలయాల్లో విధులకు హాజరుకావడం ఇష్టం లేని ఉద్యోగులు దీనిని ఎంచుకోవచ్చని చెబుతున్నారు. సుమారు 10-15శాతం మంది దీనిని ఎంచుకోవచ్చని భావిస్తున్నారు. ఇది విజయవంతంగా అమలైతే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. ఓవైపు ఫెడరల్ నిధులు, రుణాలను నిలిపివేసిన వేళ ఈ వార్త బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. చాలా స్థానిక సంస్థల ప్రభుత్వాలు, నాన్ ప్రాఫిట్ సంస్థలపై దీని ప్రభావం ఉండనుంది. గతేడాది చివరికి అమెరికాలో దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి.

## ఏపీ శకటంకి మూడో స్థానం

(మొదటి తరువాయి)

పరేడ్-2025లోని అత్యుత్తమ కవాతు దళాల, శకటాల ఫలితాలను వెల్లడించింది. త్రివిధ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్-సీఏపీఎఫ్), ఇతర అనుబంధ బలగాలకు చెందిన కవాతు దళాలతోపాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల(యూటీ), కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌ల శకటాల ప్రదర్శనను అంచనా వేసేందుకు న్యాయనిర్ణేతలతో కూడిన మూడు ప్యానల్స్‌ను రక్షణ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఆయా ప్యానల్స్ అందజేసిన ఫలితాలను రక్షణ శాఖ విడుదల చేసింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కేటగిరీలో అగ్రగామి శకటాలు 1. ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 -స్వర్ణిమ్ భారత్ : విరాసత్ అవుర్ వికాస్) 2. త్రిపుర (ఇటర్నల్ రివరెన్స్ : త్రిపురలో 14 దేవీ దేవతల ఆరాధన- ఖర్చీ పూజ) 3. ఆంధ్రప్రదేశ్ (ఏటికొప్పాక బొమ్మలు - పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలు) సర్వీసెస్ కేటగిరీలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ - జమ్మూ, కాశ్మీర్ రైఫిల్స్ కంటింజెంట్, సీఏపీఎఫ్, ఇతర సహాయక బలగాలలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ %-% ఢిల్లీ పోలీస్ మార్చింగ్ కంటింజెంట్ నిలిచాయి.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. ఈ మేరకు పార్లమెంటరీ బులిటెన్ విడుదలైంది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడతారు. అదేరోజు ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు ఈ నెల 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని, ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపిలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈసారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బ్జడెట్‌ను ప్రవేశపెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికార పక్షమే పార్లమెంట్‌ను స్తంభింపజేస్తూ? మంత్రి సుద్దులు చెబుతున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

## టెన్త్ విద్యార్థులకు స్నాక్స్

(మొదటి తరువాయి)

పాఠశాలతోపాటు మోడల్ స్కూళ్లలో చదివే పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మార్చి 20 వరకు 38 రోజులపాటు విద్యార్థులకు స్నాక్స్ అందిస్తామని తెలిపారు. ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున చెల్లిస్తామని పేర్కొన్నారు. ఉడకబెట్టిన పెసర్లు, పల్లి బెల్లం, మిల్లెట్ బిస్కట్లు, ఉడకబెట్టిన బొబ్బర్లు, ఉల్లిగడ్డ పకోడి, ఉడకబెట్టిన శనగలు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు, జిల్లా విద్యాశాఖ అధికారులు (డీఈవో) తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

(మొదటి తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపై ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహిం చిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భం గా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కులగణన ప్రక్రియ సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగ పడుతుందని సీఎం చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి చిత్తశు ద్ధిని చాటుకుందని చెప్పారు. ప్రభుత్వ ం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయన్నారు. సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందనీ, ఒకట్రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దాదాపు 96 శాతానికిపైగా కుటుంబాల వివరాల డేటా ఎంట్రీని పూర్తి చేసినట్టు తెలిపారు. కొన్ని చోట్ల కుటుంబా లు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీలోగా క్యాబినెట్ సబ్ కమిటీకి తుది నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్ 6న రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే 2024) మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయిం ది. ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా యజ్ఞంలో ఎన్యుమ రేటర్లు, సూపర్‌వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేట ర్లు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు. రాష్ట్రంలో ని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించిది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మోగిన ఎన్నికల నగారా

(మొదటి తరువాయి)

తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. వరంగల్, ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజామాబాద్, ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక ఈ జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. మెదక్ -నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3న వెలుబనుండగా, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10, నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 13 వరకు ఉంటుంది. పోలింగ్ ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) జరుగుతాయి. ఓట్లను మార్చి 3వ తేదీని లెక్కించి విజేతలను ప్రకటిస్తారు.

# లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే ఇండ్లు ఇవ్వాలి





**నల్గొండ ఆర్సి, జనవరి 29, తరంగాలు**

నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 ఇండ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం డిమాండ్ చేశారు.బుధవారం దొడ్డి కొమురయ్య భవన్లో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల జనరల్ బాడీ సమావేశం.డబుల్ బెడ్ రూమ్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాజీ కౌన్సిలర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం మాట్లాడుతూ. గత నెల 15 రోజులుగా డబుల్ బెడ్ రూమ్ పోరాట కమిటీ సాధన ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఎమ్మార్వో కి ఆర్డిఓ కి అనేక రూపాల్లో వినతి పత్రాలు ఇచ్చినప్పటి కూడా ఆందోళన చేసినప్పటికీ కూడా అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. సంవత్సరాల తరబడి కిరాయిల్లో ఇళ్లల్లో నివాసం ఉంటూ కిరాయిలు కట్టలేక ఇబ్బంది పడుతున్న. పేద ప్రజలకు నల్లగొండ పట్టణంలో అడ్డా మీద పనిచేసుకునే తోపుడు బండ్లు చిన్న వ్యాపారులు పంచర్ చేసుకునే జీవనం కొనసాగిస్తున్న ఈ పేద ప్రజలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లే ఇవ్వకుండా ప్రచారం చేస్తూ నిర్లక్ష్యం చేస్తూ ఉన్న పరిస్థితులది దాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు ఆలోచన చేసి వారికి లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల కు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య మాట్లాడుతూ. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వాళ్లకు ప్రొసీడింగులు ఇచ్చి వాళ్ళ ఇళ్లల్లో పంపాలని లేని పక్షంలో సిపిఎం పార్టీగా పోరాట చేసిన సరే వారి ఇళ్ళను వాళ్లకు దక్కే విధంగా పోరాడుతామని అన్నారు గతంలో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం పార్టీ పోరాటం చేసి అనేక పేదలకు గుడిసెలేసి వాళ్లకు సొంత ఇల్లు ఇచ్చిన చరిత్ర సిపిఎం పార్టీ కున్నది ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి నల్లగొండ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్బిదారులందరి కూడా వాళ్ల ఇండ్లకు వాళ్ళు ఇవ్వాలనిడిమాండ్ చేశారు.ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు మొత్తం మహిళలకు అన్నీ ఇస్తామని చెప్తున్నారు కానీ సంవత్సరం తరబడి కిరాయిల్లో ఉంటున్న మహిళలకు వాళ్ళ ఆదుకోవడంలో ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం విఫలమవుతుందని నల్లగొండ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులందరికి వీళ్ళందరూ కూడా మహిళల పేర్లు ఉన్నాయి కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి వాళ్లకి ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఊట్కూరు మసూదన్ రెడ్డి, డబుల్ బెడ్ రూమ్ పోరాట కమిటీ కో- కన్వీనర్ గంజి నాగరాజు, వెంకటయ్య,ఎస్కే లతీఫ్ సుల్తాన్ భాయ్ ఫాతిమా బేగం, గౌసియా బేగం,నగీన రజిని, తదితరులు పాల్గొన్నారు

# 35ఏళ్ల తర్వాత జఫర్ గడ్ లో బ్యాంక్ ఏర్పాటు కాబోతుంది





**-ఎం ఎల్ ఏ. కడియం**

**-ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బ్యాంక్ ఏర్పాటుకు అనుమతులు తీసుకువచ్చాను**

**-బ్యాంక్ అధికారులతో కలిసి బ్యాంక్ ఏర్పాటుకు భవనాలను పరిశీలించాం**

**-ఫిబ్రవరి 24న బ్యాంక్ ప్రారంభోత్సవం చేయాలని నిర్ణయం తీసుకున్నాం**

**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 29,(తరంగాలు):**

మండల కేంద్రంలో మంజూరు అయిన బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ ఏర్పాటుకు కావాల్సిన భవనాలను సంబంధిత బ్యాంక్ ఆర్ఎం, బ్రాంచ్ మేనేజర్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 35ఏళ్ల తర్వాత జఫర్ గడ్ మండల కేంద్రంలో బ్యాంక్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. జఫర్ గడ్ మండల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అనేక సార్లు బ్యాంక్ అధికారుల వద్దకు వెళ్లి పలుసార్లు విజ్ఞప్తి చేయగా బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని తెలిపారు. బ్రాంచ్ ఏర్పాటుకు సంబందించి ఆర్బీఐ అనుమతులు వచ్చాయని అన్నారు. జఫర్ గడ్ మండలంలో బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ ఏర్పాటుకు మండల కేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ భవనాన్ని మరియు మరో రెండు భవనాలను పరిశీలించారు. అందులో మెయిన్ రోడ్డుపై నిర్మాణంలో ఉన్న భవనంలో బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు అధికారులు అంగీకరించారు. వెంటనే భవన యజమానితో బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పనులను వెంటనే పూర్తి చెయాలని సూచించారు. బ్యాంక్ అధికారులు, భవన యాజమాని సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేసి ఫిబ్రవరి 24న బ్యాంక్ ప్రారంభోత్సవం అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచలా ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జర్ రాజు జిల్లా నాయకులు రాజేష్ నాయక్,మోహన్ రావు, కృష్ణ మూర్తి,మోహన్ రావు, మార్కెట్ డైరెక్టర్ ఇల్లందుల బాబు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు మండల యూత్ నాయకులు మణికాంత్,సారంగపాణి, మొగిలి, సోమన్న,సోమన్న యాకయ్య, బ్యాంకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు హద్దు రాళ్లు నిర్ణయించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 29,(తరంగాలు):**

మండల కేంద్రంలోని, మండలంలోని ప్రభుత్వ భూములకు హద్దు రాళ్లు నిర్ణయించి, ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ భూములను హద్దులు నాటి కాపాడాలని ఉప తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. మాట్లాడుతూ మండలంలో, మండల కేంద్రంలో అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు కాపాడాలని సిపిఎం పార్టీ మండల కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు. మండలంలోని 22 గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు గుర్తించి హద్దులు నాటాలని రెవెన్యూ వారిని కోరారు. అలాగే ప్రభుత్వ భూములకు ఫినిషింగేసి బోర్డు నాటాలని విజ్ఞప్తి చేశారు. కాపాడని పక్షంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో పేదల చేత గుడిసెలు వేసి పేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్ ,యాతం సమ్మయ్య, నాయకులు శంషాద్దీన్, తాళ్ల పెళ్లి శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు రోడ్డు భద్రత పైన అవగాహన కలిపించిన ఎస్సై రజనీకర్



**ఆలేరు ఆర్సీ, జనవరి 29(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో రోడ్డు భద్రతావారోత్సవాల సందర్భంగా బుధవారం రోజు ఆటో కార్మికులకు అవగాహన కల్పించిన ఆలేరు ఎస్సై రజనీకర్.ఈ కార్యక్రమంలో ఆలేరు ట్రైన్డ్ ఎస్సై ఎండి పైజాలు,కానిస్టేబుల్స్ ప్రసాదు, యాకూబ్ పాషా,ఏ రమేష్,డి మహేష్,ఆటో కార్మికులు కోరుకోప్ల అంజయ్య, రవి కుమార్, దూడల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎం విజయవంతం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తరంగాలు):**

కొత్తగూడెం ఇల్లందు పట్టణాలకు చెందిన ఆర్టీసీ ప్రయాణికుల సలహాలు సూచనలను తెలుసుకునేందుకు బుధవారం కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా డయల్ యువర్ డిఎం ఫోన్ ఇన్ ప్రోగ్రామ్ కు ప్రయాణికులు తమ సమస్యలు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. ఇల్లందు నుండి మాణిక్యారంకు బస్సు కావాలని ఇల్లందు నుండి గుండాల నుండి శెట్టుపల్లికి బస్సును నడిపించాలని కోరడం జరిగిందన్నారు. కొత్తగూడెం నుండి ఖమ్మం వైపు వెళ్లే పల్లెవెలుగు సర్వీస్ ను పడమటి నర్సాపురంలో హాస్టల్ దగ్గర బస్సు ఆపాలని ఖమ్మం నుండి లేదా ఇల్లందు నుండి ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ బల్లేపల్లి దగ్గర బస్సు ఆపాలని కోరినట్లుగా పేర్కొన్నారు. ఖమ్మం నుండి వయా ఇల్లందు కొత్తగూడెం మీదుగా మణుగూరుకు బస్సు కావాలని భద్రాచలం మణుగూరు నుండి వచ్చే కొత్తగూడెం కలెక్టర్ ఆఫీస్ దగ్గర బస్సులు ఆపాలని కొత్తగూడెం నుండి సాయంత్రం 5.30 నిమిషాల తర్వాత బస్సు ఖమ్మంకు పల్లెవెలుగు కావాలని ఇల్లందు నుండి ఖమ్మంకు ఎక్స్ప్రెస్ సర్వీస్ శాంతినగర్ దగ్గర రిక్వెస్ట్ గా ఆపాలని కోరినట్లుగా వివరించారు. తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకురాగా వినతులను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని విద్యార్థులు చేసిన వారికి తెలియజేయడం జరిగిందని డిపో మేనేజర్ **దేవేందర్ గౌడ్ వివరించారు.**

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిసిన

**-ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర ప్రియాంక-పులి అనిల్**



**వరంగల్ ప్రతినిధి, 29 జనవరి,తరంగాలు :**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన ఎర్ర ప్రియాంక - పులి అనిల్ మర్యాదపూర్వకంగా కలిశారు.హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన ఎర్ర ప్రియాంక - పులి అనిల్ వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కలిసి బుక్స్ మరియు పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## నేవీ సైనికుని భౌతిక దేహానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి





**వరంగల్ ప్రతినిధి, 29జనవరి, తరంగాలు :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధి లోని హసన్పర్తి గ్రామానికి చెందిన ఆకుల వంశీకృష్ణ (ఇండియన్ కోస్ట్ గార్డ్ ) నేవీ సైనికుడిగా పనిచేస్తూ గుజరాత్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వంశీకృష్ణ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నేవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా డిమాండ్



**ఆలేరు ఆర్సీ, జనవరి 29(తరంగాలు):** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో బుధవారం రోజు టీజేయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు మరియు అనారోగ్యలబారిన పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని మరియు అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వార మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్సగ్రెషియో ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, టీజేయు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత పాల్గొన్నారు.

## కొలనుపాక వాగు ఉధృతంగా రావడంతో వాగులో పడి భార్యభర్తలకు గాయాలు



**ఆలేరు ఆర్సీ, జనవరి 29(తరంగాలు):** సందెన రామనర్సయ్య లక్ష్మి ఇద్దరు భార్య భర్తలు పొచ్చన్నపేటలో లక్ష్మి చిన్నాన్న మూడురోజుల దినము కార్యక్రమంలో పాలుగొని తిరిగి వారి స్వగ్రామం ఆలేరు ఎస్సీ కాలనికి స్కూటర్ పై వస్తుండగా కొలనుపాక వాగు ఉధృతంగా రావడంతో భార్య భర్తలు స్కూటర్ తో సహా వాగులో కొట్టుకపోయినారు. అక్కడ వున్నా కొంతమంది యువకులు ఆటోలో వారి ఇంటికి చేర్చి అక్కడి నుండి 108 అంబులెన్సులో జనగామ ఏరియా హాస్పిటల్కి చికిత్స కొరకు తీసుకొని వెళ్లగా రామనర్సయ్యకు ఎడమ చెయ్యి మణి కట్టు విరిగిందని, లక్ష్మికి గాయాలు అయినాయి అని వైద్యులు తెలిపారు అని వారి కుటుంబ సభ్యులు తెలుపారు.

# విద్యాభివృద్ధికి "నవ లిమిటెడ్" సహకారం మరువలేనిది











**-సామాజిక సేవలతోనే గుర్తింపు**
**-ప్రధానంగా విద్య ఆరోగ్యంపై ఫోకస్ పెట్టడం శుభ సూచకం**
**-తాసిల్దారు ఎండి.ముజాహిద్**
**-జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు సదుపాయాల కల్పన**
**-ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తరంగాలు):** ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న నవ లిమిటెడ్ సేవలు మరువలేనివని తాసిల్దార్ ఎండి.ముజాహిద్ అన్నారు. పాల్వంచ నవ లిమిటెడ్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం బూర్గంపాడు మండల పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మించిన వాష్ రూమ్స్ ప్రహరీ గోడను తాసిల్దార్ ఎండి.ముజాహిద్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం హర్షణీయమన్నారు. అంతేకాకుండా ఆరోగ్య సేవలకు సైతం చేయూత నివ్వడం వంటి సేవలు చేయడం మరువలేని విషయమని పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.పద్మ మాట్లాడుతూ తరగతి గదులకు ఫ్యాన్ లు ట్యూబ్ లైట్స్ ఏర్పాటు అలాగే ప్రహరీగోడా వాష్ రూమ్స్ వంటి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎం జి ఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏజి.శంకర్, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు,సియస్ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వేదను ఆశీర్వదించిన






**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట,జనవరి 29,తరంగాలు :** వర్ధన్నపేట మండలం వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు నూతనగంటి శ్రీను కుమార్తె వేద మొదటి పుట్టిన రోజు వేడుకలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని చిన్నారి వేద ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు వలిపాషా,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట మండల యూత్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్,మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, ప్రశాంత్, సాధిక్, మండల,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరులై పారుతున్న నాటుసార అడ్డుగోడల నిలిచేది ఎక్సైజ్ పోలీసు అధికారులేనా ?

**-వెంటనే వరంగల్ పోలీస్ కమిషనర్ స్పందించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్**



**నల్లబెల్లి /జనవరి 29 తరంగాలు:** నల్లబెల్లి మండల కేంద్రంలో రోజురోజుకు నాటుసార గుడుంబా ఏరులై పారుతున్న పట్టించుకోని ఎక్సైజ్ పోలీసులు మరియు పోలీసు అధికారులు నల్లబెల్లి మండల హెడ్ కోటర్ ,పలు గ్రామాలలో విచ్చలవిడిగా నాటుసార గుడుంబా షాపులు గుడంబా అమ్మకాలు జోరు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ నాటు సారా సేవించడం వల్ల మహిళలపై అత్యాచారాలు దాడులు మైనర్ బాలికలపై అత్యాచారాలు హత్యలు దొంగతనాలు నేరాలు ఎక్కువ పెరిగిపోతున్నాయని కుటుంబ కలహాలు అత్యాచారాలు పెరుగుతున్నాయని, ఎంతోమంది బానిసలుగా మారి కుటుంబ బాధ్యతలు మరిచిపోయి మరణం మీదికి తెచ్చుకొని చనిపోతున్నారు. ఇలా ఎన్నో మధ్యతరగతి కుటుంబాలు రోడ్డుపై పడుతున్నాయి .నేరుగా బాధితులు వెళ్లి ఎక్సైజ్ అధికారులతో మరియు పోలీసు అధికారులతో చెప్పిన పట్టించుకోని నాదులే లేరు ఏమిటి ఈ ఘోరం ఎక్సైజ్ పోలీస్ అధికారులకు మరియు స్థానిక పోలీస్ అధికారులకు మామూలు ఏమైనా ముడుతున్నాయా కండ్ల ముందు జరుగుతున్న పట్టించుకోని పోలీసు అధికారులు ఎక్సైజ్ పోలీస్ అధికారులు అని వెంటనే వరంగల్ పోలీస్ కమిషనర్ స్పందించి నాటుసార అమ్ముతున్న వారిపై కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ,అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్ చేశారు.

లేనిచో నల్లబెల్లి పట్టణ ప్రాంతంలో మహిళలతో పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకోలు చేయుటకు వెనకాడ బొమ్మని హెచ్చరించారు.

# నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకం



-తరంగాలు దిన పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ

**నల్లబెల్లి /జనవరి 29, తరంగాలు :**

నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకం అని నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ అన్నారు.వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తరంగాలు దినపత్రిక పాత్రికేయులు రమేష్, కొమ్ము రాజు ఆధ్వర్యంలో ఎంఆర్ఓ ముప్పు కృష్ణ తరంగాలు దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం తహసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలు నిజాయితీతో నిర్భయంగా వార్తలు రాయడంలో తరంగాలు పత్రిక దిట్ట అని అన్నారు.ఈ కార్యక్రమంలో తరంగాలు దినపత్రిక పాత్రికేయులు,ప్రజా సంఘాలు నాయకులు,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరం



**ఆలేరు ఆర్సీ, జనవరి 29(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో "ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది . 67 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేయడం జరిగింది. ఈ శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మరియు వ్యాధి బారిన పడకుండా సకాలంలొ టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది.ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం జరిగింది. దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. రైతులకు కృత్రిమ గర్భధారణ మరియు మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది. పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిణి సంధ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ మహేష్,జేవివో వెంకటరమణ , మల్లేశం, ఉపేందర్,ప్రవీణ్ గోపాల మిత్రులు ఉపేందర్ బిక్షం , స్వామి, మల్లేశం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలను ప్రోత్సహించాలి

**తరంగాలు కుత్బుల్లాపూర్**
చదువుతోపాటు పాటు క్రీడలను ప్రొత్సహించాలని క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పొట్రు అన్నారు.
బుధవారం హకీంపేట్ లోని తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ ను జిల్లా కలెక్టరు సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో రాకెట్ క్రీడలను ప్రవేశపెట్టి ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని స్కూల్ స్పెషల్ ఆఫీసర్ కు సూచించారు.టెన్నీస్, బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలను తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ లో స్పెషల్ ఆఫీసర్ కు కలెక్టరు సూచించారు.స్కూలులో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని వారికి విద్యతోపాటు క్రీడలను ఏవిధంగా నేర్పిస్తూన్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూలులో గల విద్యార్థుల తరగతి గదులు, క్రీడల ప్రాక్టీస్ హాలులను, గ్రౌండ్స్, డైనింగ్ హాల్, కలియ తిరిగి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మెనూ చార్టును పరిశీలించి మెను ప్రకారం విద్యార్థులను భోనజం అందిస్తున్నారా



అని అడిగి తెలుసుకున్నారు.క్రీడల ప్రాక్టీస్ హాల్ లో పరికరాలను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసకున్నారు.ఓపెన్ గ్రౌండ్స్ లలో వీక్షకులకు సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రావు ప్రస్తుతం స్కూల్ లో 4 వతరగతి నుండి 12వ తరగతి వరకు 430 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతి సంవత్సరం 40 మంది విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుందని కలెక్టరుకు తెలియజేసారు. ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు క్లాసులు జరుగుతాయని, ఉదయం సాయంత్రం క్రీడల ప్రాక్టీసు ఉంటుందని తెలిపారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగను కలిసిన వేముల మారయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 29(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కదిరేణిగూడెం గ్రామానికి చెందిన భారత రాష్ట్ర కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగని హైదరాబాద్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్బంగా మారయ్య మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమం గత 30 సంవత్సరాలుగా ఏ బి సి డి వర్గీకరణనే లక్ష్యంగా అలుపెరుగనిపోరాటం చేస్తూన్న ఏకైక నాయకుడు కృష్ణఅన్న మాత్రమే అని, ప్రభుత్వం తీసుకోచ్చిన చిన్నపిల్లల ఉచిత గుండె ఆపరేషన్ ఆరోగ్యశ్రీ, వృద్ధుల దివ్యాంగులకు పెన్షన్ల పెంపుకు, ఇలా ఎన్నో ప్రజా పోరాటాలకి స్ఫూర్తి నింపిన వ్యక్తి కృష్ణ మాదిగ అని గుర్తు చేశారు. ఇన్ని రోజులకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్బంగా ప్రధాని నరేంద్ర మోడకి , కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోరేపాక అంజన్న,నల్ల రాధాకృష్ణ, హరిబాబు,నాగరాజు,యాకస్వామి, మహేందర్, కొమ్మగాళ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలి

-ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు వేల గొంతుల సభకు ప్రతి మాదిగ సంక కు డప్పేసుకొని తరలి రావాలి

-యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో 31న ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాబోయే జిల్లా స్థాయి డప్పు ప్రదర్శనను జయప్రదం చేయండి

-ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ



**ఆలేరు ఆర్సీ, జనవరి 29(తరంగాలు):**
ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఆలేరు మండలం కోలనుపాక గ్రామంలో ఎమ్మార్పిఎస్ - ఎంఎస్పీ ఆధ్వర్యంలో గ్రామ మాదిగ యువత పెద్దలతో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది.లక్ష డప్పులు వేల గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకొని మాదిగల శక్తిని ఈ ప్రపంచానికి చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఆలేరు మండల తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ మాదిగ, మాదిగల లాయర్స్ ఫెడరేషన్ గ్యార పోశెట్టి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మోత్కూరి ఐలయ్య, తిప్పరపు మల్లేష్ మాదిగ,కళా నేతల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాటేపాక శంకర్ మాదిగ, రాష్ట్ర నాయకుడు ఎర్ర సూర్యం మాదిగ, పాలడుగు అంజి మాదిగ,ఇరిగి శ్రీనివాస్ మాదిగ, గంధమల్ల భుజంగరావు మాదిగ, తుడుం గణేష్ మాదిగ, మాదిగ కుల పెద్ద మనుషులు గంధమల్ల కిరణ్ మాదిగ,బొంకూరి దేవుని రాములు మాదిగ, వల్దేశి రమేష్ మాదిగ, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు గంధమల్ల నవీన్ కుమార్ మాదిగ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గంధమల్ల చరణ్ మాదిగ,ఎంఎస్ఎఫ్ నాయకులు



గంధమల్ల అశోక్ మాదిగ, వల్దేశి మహేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు గంధమల్ల నరేష్ మాదిగ, వీరేశం మాదిగ, కరుణాకర్ మాదిగ, నర్ర రమేష్ మాదిగ, జంగ రవి మాదిగ, యువ నాయకులు రమేష్ మాదిగ, ప్రవీణ్ మాదిగ,కార్తీక్ మాదిగ, మనోజ్ మాదిగ, భరత్ మాదిగ, శ్రీశాంత్ మాదిగ, బొడ్డు నవీన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 5000/-ల ఆర్థిక సహాయం

-కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీఫ్ రెడ్డి సహకారంతో



**ఆలేరు ఆర్సీ, జనవరి 29(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన తోనుపూనూరి లక్ష్మమ్మ బుధవారం రోజు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000? రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎరుకల యతీశ్వర్, ఉదయ్ కిరణ్, వెంకట్ రెడ్డి, మాధవరెడ్డి, బుచ్చిరెడ్డి, దుర్గయ్య, శ్రీను, శ్రవణ్ కుమార్ అందజేయడం జరిగింది.

## మండల విద్యాశాఖాధికారులకు ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమం





**పర్వతగిరి (జనవరి 29), తరంగాలు:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళుతున్న మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణకు వీడ్కోలు కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించిన చదువుల సత్యనారాయణకు మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేట్ పాఠశాలల సమక్షంలో విద్యార్థినీ విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాల మధ్య ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గతంలో విద్యాశాఖ అధికారిగా పనిచేసిన సత్యనారాయణ మాట్లాడుతూ, మండల కేంద్రంలో విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని,తనకు అన్ని విధాలుగా సహకరించిన అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు,ఉపాధ్యాయ సంఘాలకు,మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ.. మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డికి బాధ్యతలు అప్పజెప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాశాఖ అధికారికి వివిధ ఉపాధ్యాయ సంఘాలు మరియు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పుష్పగుచ్ఛం, మెమెంటో, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు కరస్పాండెంట్లు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారస్తులను పలకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 29(తరంగాలు):** మండల కేంద్రంలో కూరగాయలు అమ్ముకునే వారిదగ్గరకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. కూరగాయల వ్యాపారం ఎలా సాగుతుంది. రోజు ఎంత గిట్టుబాటు అవుతుంది. కూరగాయల ధరలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. దీనికి వ్యాపారస్తులు వ్యాపారం బాగానే సాగుతుందని, రోజుకు 400 నుండి 500వరకు గిట్టుబాటు అవుతుందని ఎమ్మెల్యేకు తెలిపారు. స్వయంగా ఎమ్మెల్యే తమ వద్దకు వచ్చి తమ బాగోగులు తెలుసుకోవడంతో వ్యాపారస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## టిజిఆర్ఎస్ఎ ఆర్గనైజింగ్ సెక్రటరీగా జూనియర్ అసిస్టెంట్ రాజు నియామకం



**వరంగల్ జిల్లా ప్రతినిధి,జనవరి 29,(తరంగాలు)** టిజిఆర్ఎస్ఎ రాష్ట్ర కార్యవర్గంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కొమాండ్ల రాజు నియామకం అయ్యారు. రాజు ఖిలా వరంగల్ మండల ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు.రాజుకి ఈ నియామక పత్రం అందజేసిన టిజి జాక్,చైర్మన్,టిజిడిసిఎ రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరెడ్డి, టిజిఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు బాణాల రాంరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# సౌకర్యాలపై విజ్ఞప్తులు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తరంగాలు):** సింగరేణి కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల కార్మికుల సౌకర్యాలపై బుధవారం సింగరేణి కార్పొరేట్ కార్యాలయము నందు నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం జరిగింది. సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జనరల్ మేనేజర్(ఐఆర్ అండ్ పిఎం) కవితా నాయుడు అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం(ఏఐటియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించారు. కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రి లోని క్యాజువాలిటీ నందు ఈసిజి మానిటర్ ప్రతి వార్డులో స్టాఫ్ నర్సుల కొరకు వాష్ రూమ్‌లు ఏసి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. భద్రతా సిబ్బందికి నాణ్యమైన యూనిఫాం క్లాత్ షూలు రెయిన్ కోట్‌లు తాగునీటి సౌకర్యం సరఫరా చేయాలని పేర్కొన్నారు. సెంట్రల్ వర్క్‌షాప్ సెంట్రల్ ఆటో వర్క్‌షాప్ మెయిన్ హాస్పిటల్ సెక్యూరిటీ పోస్టుల వద్ద లైటింగ్ ఫ్యాన్లు కుర్చీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎక్స్ప్లోరేషన్ శాఖలో కొత్తగా నిర్మించిన షెడ్లలో ఫ్యాన్లు లైటింగ్ సౌకర్యాన్ని అందించడం ఎక్స్ప్లోరేషన్ సిబ్బందికి వాషింగ్ అలవెన్స్ చెల్లించాలన్నారు.కొత్తగూడెం రైటర్స్ బస్తీ లో కొత్తగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ నందు కిచెన్ డైనింగ్ షెడ్ ఏర్పాటు చేయాలని ప్రింటింగ్ ప్రెస్‌ను బలోపేతం చేయడం కొరకు మ్యాన్ పవర్ తో పాటు అత్యాధునిక యంత్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ వర్క్‌షాప్ సెంట్రల్ వర్క్‌షాప్‌లో పూర్తి స్థాయి లో ఛార్జ్‌హ్యాండ్‌లను(మెకానికల్ ఎలక్ట్రికల్) పోస్ట్



కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ వ్యక్తిగత పనులపై పై వచ్చే ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులు ఉండుటకు వసతి ఏర్పాటు చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్‌లతో సమానంగా ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు పెట్రోల్ డీజిల్ కోటాను పెంచాలన్నారు. వైద్యుల సిఫార్సుతో సంబంధం లేకుండా కార్మికుల అవసరాలకు అనుగుణంగా వర్క్‌మెన్ క్వార్టర్స్‌లో వెస్ట్రన్ కమోడ్‌లను ఏర్పాటు చేయాలని సివిల్ డిపార్ట్మెంట్ పని సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సివిల్ సివిక్ పనుల వద్ద తగినంత సుపర్వైసర్ సిబ్బందిని నియమించాలని బాబు క్యాంప్ బర్మా క్యాంప్ మెయిన్ హాస్పిటల్ ఏరియా రైటర్స్ బస్తీ కార్మికుల కాలనీలలో కోతుల బెడద నిర్మూలించటానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పైన పేర్కొన్న పది అంశాలపై సుధీర్ఘముగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జనరల్ మేనేజర్(ఐఆర్ అండ్ పిఎం) కవితా నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(ఐఆర్ అండ్ పిఎం)కవితా నాయుడు, గుర్తింపు సంఘం(ఏఐటియూసి)సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, జిఎం(డబల్యూఎస్ అండ్ ఈఎం) ఫిజరాల్డ్ జేసురత్నం, సిఎంఓ పి.సుజాత, ఏజిఎం(ఐఈ) బొజ్జ రవి, ఏజిఎం(మెయిన్ వర్క్ షాప్) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్)ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) బి.రాజ గోపాల్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, డిజిఎం(స్టోర్స్)వి.రామ కృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఎస్ఈ(ఐఈ)వై.శంకర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, ఏఐటియూసి కార్పొరేట్ ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ రాము, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# భువనగిరిలో అర్హులైన 2000 మందికి ఇంటి నివేశన స్థలాలు ఇండ్లు మంజూరు చేయాలి

**ఆలేరు ఆర్సీ, జనవరి 29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హనుమాపురం గ్రామంలోని ప్రభుత్వ భూమి 76 ఎకరాలు ఇంటి నివేశన స్థలాలకు కేటాయించాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం ముందు నిరసన ధర్నాకు సిపిఐ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి మండల మరియు పట్టణ సమితిల సమావేశం బుధవారం రోజు బబ్బూరి అంజమ్మ అధ్యక్షతన భువనగిరిలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ప్రసంగిస్తూ 5 సంవత్సరాలుగా భువనగిరి పట్టణంలో నిరుపేదలు ఆయా కూలి పనులు చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారని ఇంటి నివేశన స్థలాలు ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విన్నవించుకున్న ఫలితం లేదు.డబుల్ బెడ్ రూమ్ ఆందోళన సందర్భంగా అధికారులు అప్పటి కలెక్టర్ నివాసాలు లేని వారు ఎంతమంది ఉన్నారో సర్వే చేయించారని అశోక్ గుర్తు చేశారు. అర్హుల జాబితా సుమారు 2000 మంది



జాబితా తయారు చేశారని వారందరికీ స్థలాలు ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి ఉన్నారని గుర్తు చేశారు. కానీ ఇప్పటికీ రాలేదు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేకి పలుసార్లు విన్నవించాం. అలాగే ఆగస్టులో పలు పట్టణ సమస్యలు పరిష్కరించాలని భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం ముందు పట్టణ కార్యదర్శి రమేష్ దీక్ష నిర్వహించడం జరిగింది. అయినప్పటికిని కూడా ఎమ్మెల్యే స్పందన లేదు. శాసనసభ పార్లమెంట్ ఎన్నికలలో సిపిఐ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలపరిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మా పార్టీ ఓట్ల మార్పిడి చేయడం కీలక పాత్ర వహించినదని తెలిపారు.ఎమ్మెల్యే ఈ విషయాలన్నింటినీ మర్చిపోయి పార్టీ చేస్తున్న విజ్ఞాపన పత్రాలతో పాటు నాయకత్వాన్ని గుర్తించకపోవడం మాట్లాడకపోవడం లాంటి విషయాలపై సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటినీ పరిష్కరించాలని ఫిబ్రవరి 5 వ తేదీ బుధవారం రోజున భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఉదయం 11 గంటలకు నిరసన ధర్నా నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, కౌన్సిల్ సభ్యులు బద్దం వెంకటరెడ్డి, షర్ఫుద్దీన్, చిక్క బిక్షపతి, కూరాకుల అబ్బులు, ఎస్కే అమీర్, బబ్బురి అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలలో ఉన్న17% రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం సమాన పంపిణీ జరగాలి కూరెళ్ల రమేష్ మాదిగ

**ఆలేరు ఆర్సీ, జనవరి 29(తరంగాలు):** ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదులో తలపెట్టిన వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన విజయవంతం కోసం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న వర్గం పూర్తి మద్దతులో భాగంగా బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలేముల పరశురాములు మాదిగ ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల అధ్యక్షులు ఇటికాల ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన జరిగిన డప్పుల ప్రదర్శనకు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు జిల్లా ఇన్చార్జి కూరెళ్ల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సిలలో ఉన్న 17% రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం సమాన పంపిన జరగాలని ఉద్దేశంతో గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ అల్పెరుగని పోరాటం చేస్తున్న విషయం అందరికీ విధితమే అందులో భాగంగానే ఆగస్టు 1న సుప్రీంకోర్టు వర్గీకరణ చేయవచ్చునని ఎమ్మార్పీఎస్ అడుగుతున్నటువంటి డిమాండ్ న్యాయమైన డిమాండ్ కావున రాష్ట్రాలకు



పూర్తి అధికారం ఇస్తూ వర్గీకరణ చేసుకోవచ్చని సిఫారసు చేయడం జరిగింది. ఆ సిఫారసులు అమలు చేయాలని రేపు ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని మాదిగల ఐక్యమత్యాన్ని చాటి చెప్పి రాష్ట్ర అసెంబ్లీ ద్వారా వర్గీకరణ జరిగే విధంగా మాదిగల బలప్రదర్శన చూయించాలని అందుకు అడ్డగూడూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు డప్పు సంకనేసుకుని పిల్లాపాపలతోటి ఫిబ్రవరి 7న హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోట్ల అనిల్ కుమార్ మాదిగ, బోనాల మహేందర్, చేడే రవి, నిర్మాల వెంకటేష్, బోడ వెంకటయ్య, మంద విష్ణు, నిర్మల సందీప్, బాలముల బాబురావు, పనికిరా సూర్య కుమార్,ఇటికాల ఎల్లేష్, పడమటి సైదులు, మేకల ఇమ్మానియేల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే జంతు సంక్షేమంపై దృష్టి సారించాలి

-డాక్టర్ బాలకృష్ణ
-ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమంపై అవగాహన
-విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసిన మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి






**చెన్నారావుపేట,జనవరి 29,తరంగాలు:** విద్యార్థి దశ నుండే జంతు సంక్షేమంపై దృష్టి సారించాలని డాక్టర్ బాలకృష్ణ అన్నారు.వరంగల్ జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జంతు సంక్షేమంపై అవగాహనకార్యక్రమం ఏర్పాటుచేసి, వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఉన్నత పాఠశాల నుండి గ్రామపంచాయతీ వరకు జంతుసంక్షేమంపై నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై వరంగల్ జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్,చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జంతు సంక్షేమ పక్షోత్సవాలు భారతదేశంలో ప్రతి సంవత్సరం జనవరి 14 నుంచి జనవరి 31వరకు జరుపు కుంటారని,ఈ పక్షోత్సవాల ఉద్దేశ్యం జంతువుల సంక్షేమం గురించి అవగాహన పెంపొందించడం,వాటి సంరక్షణకు ప్రోత్సాహం కల్పించడం, అలాగే మనిషి–జంతు మధ్య అనుబంధాన్ని బలపరచడమని తెలిపారు. బాల్య దశనుండే జంతు సంక్షేమంపైవిద్యార్థులుదృష్టిసారించాలని, మానవులతో సమానంగా జంతువులను చూడాలని కోరారు.జంతువుల సంక్షేమం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం,పెంపుడు మరియు వ్యవసాయ జంతువుల సంరక్షణకు సరియైన పద్ధతులు సూచించడం,వన్యప్రాణుల పరిరక్షణపై దృష్టి పెట్టడం,పశు వైద్యశిబిరాలునిర్వహించడం,జంతు హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాల అవగాహన కల్పించడం ఈ పక్షోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. చెన్నారావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి నల్ల శ్రీవాణి మాట్లాడుతూ జంతువులు కూడా సాటి జీవులతో సమానమని, వన్య ప్రాణి,జంతు సంరక్షణ చట్టాల పైన విద్యార్థులు అవగాహనను పెంపొందించుకొని వాటి సంక్షేమం కొరకు కృషి చేయాలని తెలిపారు. పెంపుడు జంతువుల ఆరోగ్యం, ఆహారం పైన విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తగిన అవగాహనను పెంపొందించాలని కోరారు. హెచ్ఎం జయ మాట్లాడుతూ విద్యార్థులు వన్యప్రాణి సంరక్షణ,జంతు సంక్షేమం పైన అవగాహనను పెంపొందించు కోవాలనే ఉద్దేశ్యంతో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన పోటీలను నిర్వహించామని తెలిపారు. ఉప్పరపల్లి పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ రాధికచెన్నారావుపేట పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ మంజీలాల్ విద్యార్థులకు జంతు సంక్షేమం పైన వివిధ రకాల చట్టాలు, తీసుకోవలసిన చర్యల పైన అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఉపన్యాసం ,వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి పంచాయతీ సెక్రెటరీ కృష్ణంరాజు, గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, హైస్కూల్ ఉపాధ్యాయులు సునీత,శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి,జి. సుందర్, కె. మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# మాస ఉత్సవ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన నల్లబెల్లి ఎస్ఐ




**నల్లబెల్లి /జనవరి 29 తరంగాలు :** మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో వరంగల్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆదేశానుసారము జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రతపై పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వి గోవర్ధన్ మాట్లాడుతూ. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇల్లు చేరుకునే విధంగా చూడాలని ఆయన సూచించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తే ప్రమాదవశాత్తు ఏమైనా సంఘటనలు జరిగినట్లయితే ప్రాణాల మీదికి తెచ్చుకునే పరిస్థితి ఉందని, ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో వాహనదారులు ఎప్పటికప్పుడు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి చట్ట వ్యతిరేకమైన పనులను చేస్తూ కనిపించినట్లయితే ,వారి గురించి వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం,సెల్ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడపడం లాంటి పరిణామాలకు పాల్పడి రోడ్డు ప్రమాదాలకు బలి కాకూడదని . ప్రతి వ్యక్తి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి మన వ్యక్తిగత సమాచారాన్ని ఎదుటివారికి తెలపకుండా గోపయ్యంగా ఉంచుకోవాలని . అపరిచిత ఫోన్ కాల్ వచ్చిన వాట్సాప్ లో అపరిచిత మెసేజ్లు వచ్చిన వాటిపై రెస్పాండ్ కాకూడదని . అతివేగం హానికరమని గుర్తించి వేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలని . ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామస్తులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు..

# క్రిబ్కో సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు




**కేసముద్రం, జనవరి 29, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలోని కేసముద్రం స్టేషన్ రైతు వేదికలో కేసముద్రం రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో వరి పంటపై సోకుతున్న వ్యాధులపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మాలతి, క్రీబ్ కో సంస్థ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో రైతులకు వరి పంటపై చీడపురుగు నివారణ పంటలను సోకుతున్న వ్యాధులపై చిన్న చిన్న చిట్కాల ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా ఎలా లాభాల అర్జించాలనే అంశాలపై కేసంద్రం రైతు ఉత్పత్తిదారుల సంస్థ డైరెక్టర్ సంకు శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మాలతి రామకృష్ణయ్య మాట్లాడుతూ వరి పంటలపై సోకుతున్న చీడపురుగుల నివారణ పద్ధతులు చాలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అర్జించడం ఎలా అనే అంశాలపై మల్యాల శాస్త్రవేత్త రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటగా వరి విత్తనాలు విత్తినప్పటినుంచి వరి నాటు వేసే వరకు చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకున్నట్లయితే గొట్టం నివారణ కత్తెర పురుగు నివారణ సుడిదోమ నివారణ చిడపిరుగుల నివారణ చాలా సునాయాసంగా అధికమించవచ్చునని అన్నారు. వాడే ఎరువులు తక్కువ మోదాలో వాడినట్లయితే భూమి వినాశనం కాకుండా ,రైతుకు స్నేహితులుగా ఉండే వానపాములను రక్షించుకొని పంటకు అనుకూల యోగ్యంగా తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. రైతులు ముఖ్యంగా కంపోస్ట్ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువుల వాడకం వల్ల భూమిలో సారావంతం పెరిగి రైతుకు అధిక దిగుబడి వచ్చి రైతు లాభాలలో చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ పొదిల నరసింహారెడ్డి, శాగంటి శ్రీనివాస్, బండి శ్రీనివాస్, బండి వెంకన్న, జూకంటి కుమారస్వామి క్రీబ్ కో సేల్స్ ఆఫీసర్ తులసీదర్ రెడ్డి, రైతు విస్తరణ అధికారి లావణ్య, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ పనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు...



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 29,(తరంగాలు):** మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో వచ్చేనెల 1వ తేదీన రాష్ట మాజీ ఉప ముఖ్యమంత్రి & స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభం కానున్న అంబేద్కర్ విగ్రాహావిష్కరణ పనులను పరిశలించిన జఫర్గడ్ ప్యాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు , స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నెపు అశోక్, మారపల్లి ప్రభాకర్,జఫర్గడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిట్టిమల్ల కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ చిలువేరు శివయ్య . వారితో పాటు నాయకులు కూరపాటి విజయ్, చిలువేరు మల్లయ్య, దండు బిక్షపతి, బుర్ర వంశీ , విఘ్నేశ్వర యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి

-ఎంఈఓ కార్యాలయం ముందు ఏబివిఎస్ఎఫ్ టిడివివి ఆధ్వర్యంలో ధర్నా



**నల్లబెల్లి/ జనవరి 29 తరంగాలు:** అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని, సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని దళిత విద్యా వంతులు వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, బోట్ల నరేష్ అన్నారు.బుధవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ముందు ఏబివిఎస్ఎఫ్ టిడివివి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అనంతరం దళిత విద్యా వంతులు వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, బోట్ల నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ ద్వారా వేరొక చోటకు వెళ్లి పాఠశాల విద్య వ్యవస్థను కుంటుపడే విధంగా ఉపాధ్యాయులు వివరించడం బాధాకరమని అన్నారు. నల్లబెల్లి మండలం పరిధిలో మేడాపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న గొల్లపల్లి ,రామారావు తండా, లక్ష్మీ తండా, లైన్ తండ, బజ్జు తండా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు లేకపోవడంతో శనిగరం, బోల్లోని పల్లె కు డిప్యూటేషన్ అనుమతితో వెళ్లగా ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన ఉపాధ్యాయులను నియమించగా ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎక్కడ పని చేస్తున్నారో తెలియడం లేదని గొల్లపల్లె గ్రామస్తులు తెలిపారు. డిప్టేషన్ ద్వారా శనిగరం మరియు బోల్లోని పల్లె లోపనిచేయవలసిన ఉపాధ్యాయులు ఎలాంటి డిప్యూటేషన్ అనుమతులు లేకుండా ముచింపుల, రేలకుంట పాఠశాలలో పనిచేస్తున్నట్లు స్వయంగా మండల విద్యాశాఖ అధికారి చెప్పడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి ఎలాంటి డిప్టేషన్ అనుమతులు లేకుండా వేరొక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జంపయ్య జనార్ధన్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ఆర్సి, డిసెంబర్ 29,తరంగాలు:** ధరణి పోర్టల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం మాడుగులపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోర్టల్ లో ఉన్న దరఖాస్తులు, రెవెన్యూ ,భూముల కు సంబంధించిన మాన్యువల్ ఫైళ్లను ఆమె తనిఖీ చేశారు .ధరణి పోర్టల్ లో వివిధ మాడ్యూల్స్ లో ఉన్న దరఖాస్తులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఇప్పటివరకు ధరణి ద్వారా పరిష్కరించిన దరఖాస్తులు, ఫైళ్లను ఆమె పరిశీలించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,మాడుగుల పల్లి తహసిల్దార్ ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగినుల వసతిగృహ భవన నిర్మాణాన్ని ప్రారంభానికి సిద్ధం చేయండి

-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

-భవన నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్





**వరంగల్ ప్రతినిధి,29 జనవరి, తరంగాలు :** ప్రభుత్వ ఉద్యోగినుల వసతిగృహ భవనాన్ని త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు.బుధవారం వరంగల్ లోని దేశాయిపేట శివాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో4 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఉద్యోగినుల గృహ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి భవనం నిర్మాణం దాదాపు గా పూర్తయినందున ఫినిషింగ్ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి,మహిళ ప్రాంగణ మేనేజర్ జయశ్రీ, తహశీల్దార్ ఇక్బాల్ మెప్మా డీఎంసీ రేణుక సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా డ్రైవర్లకు సూచనలు



**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 29, (తరంగాలు)** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని కురవి గేట్ క్యాబ్స్ అండ్ డీసీఎం అసోసియేషన్ మహబూబాబాద్ వద్ద డ్రైవర్స్ కి రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డిఫెన్సివ్ డ్రైవింగ్, పొగ మంచు లో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఓవర్లోడ్ వలన జరిగే ప్రమాదాలు, వాహనాలకు ఉండవలసిన పాత్రలు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయిచరణ్, వెంకట్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డీసీఎం క్యాబ్స్ మోటార్ యూనియన్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బెజ్జం ప్రేమ్ కుమార్ నియామకం



**కేసముద్రం, జనవరి 29, (తరంగాలు)** జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర (టిఎంఎం) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం స్టేషన్ కు చెందిన బెజ్జం ప్రేమ్ కుమార్ ను నియమించినట్లు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ప్రకటించారు.ఈ సందర్భంగా కేసముద్రంలో బుధవారం నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి బెజం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్,జాతీయ కార్యదర్శి ఆసోద భాస్కర్, పోలిట్ బ్యూరో సభ్యులు బెజ్జం ఐలేష్,రాష్ట్ర నాయకులు బెజ్జం రమేష్ మరియు సహకరించిన ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# పులిగుండల ప్రాజెక్టు కు సందర్శకులు పెంచేలా చర్యలు





-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-పులిగుండల ప్రాజెక్టు ఎకో టూరిజంను ఫిబ్రవరి నుండి ప్రారంభానికి సన్నాహాలు

-అడవులను,ప్రాణవాయివు ఇచ్చే ప్రకతిని మనం కాపాడుకోవాలి

-అడవి మార్గంలో కాలినడకన పులిగుండల ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 29(తరంగాలు)** పచ్చని అడవి,ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్,సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ,జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు.సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు.ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు,చెరువు, గుట్టల నుండి జాలూవారే నీళ్ల తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని,దీనివల్ల ఆరోగ్యమనే సంపద వస్తుందని అన్నారు.రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ,అభివృద్ధి చేస్తామని తెలిపారు.ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని,దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహోద్లం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్,వసతి కాటెజ్ లు,భోజనం,త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు.ప్రతి ఒక్కరూ కుటుంబం,పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు.చెరువులో సంచరించే పక్షులు,పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్,ఓపెన్ జిమ్,అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా,అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల,అటవీ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు,అటవీశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓ సెక్షన్ సూపరిండెండెంట్ కేడర్ తహాశీల్దారు

# దర్జాగా ఎలా కూర్చున్నారో మీరే చూడండి.!



-ఓ కుర్చీ పై కూర్చొని ఇంకో కుర్చీ పై కాళ్ళు పెట్టి చిన్న స్థాయి ఉద్యోగులను నిల్చోబెట్టి ముచ్చట పెడుతున్న ఆ అధికారి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 29 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో ఓ సెక్షన్ సూపరిండెండెంట్ కేడర్ తహాశీల్దారు దర్జాగా తన కార్యాలయం నుండి ఇతర కార్యాలయానికి వెళ్లి తన పని వదిలిపెట్టి సొంత ఇంటిలా ఎలా కూర్చున్నారో మీరే చూడండి.ఓ పక్క జిల్లా ప్రజలు అసలు మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజలు తమ తమ వినతులను ఇచ్చి ఆ దరఖాస్తుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదర్శక్షణలు చేస్తుంటే ఈ తహశీల్దార్ క్యాడర్ సూపరిండెండెంట్ మాత్రం ఏం చక్క ఇతర కార్యాలయంలో దర్జాగా కళ్ళ మీద కాలు వేసుకొని సొల్లు కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం వెల్లదీసుకుంటున్న అధికారిపై జిల్లా అధికారి ఇప్పటికైనా ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.? కలెక్టర్ సమీకృత కార్యాలయ ఉద్యోగులపై తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు,ఏ రోజు ఏ అధికారి వద్దకు వెళ్లిన సార్ విజిట్ లో ఉన్నారని కింది స్థాయి ఉద్యోగులు దాటవేస్తున్న సంఘటనలు కోకొల్లలు ఉన్నతాధికారులు ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఉన్నా కింది స్థాయి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులకు ఎటువంటి పరిష్కారం లేకపోవడంతో ప్రజలు మరల దరఖాస్తులు ఇచ్చి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ ఆ అధికారుల పై చర్యలు తీసుకుంటారో లేదో.....?

# విద్యార్థినిల పట్ల ఉపాధ్యాయుల అసభ్యకర ప్రవర్తన..?

**తొర్రూరు జనవరి 29 తరంగాలు న్యూస్** విద్యార్థులకు విద్యా బుద్దులు బోధించాల్సిన ఉపాధ్యాయులె విద్యార్థినీలతో అసభ్యకరంగా ప్రవర్తించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని తీవ్ర ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పాఠశాలలో మొత్తం 145 మంది విద్యార్థులు అభ్యర్థిస్తుండగా, ఉపాధ్యాయులు 16 మంది విద్యను బోధిస్తున్నారు. కాగా మంగళవారం ఒకేరోజు ఆరుగురు ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరు కాకపోవడం విడ్డూరంగ మారింది. ఉపాధ్యాయులకు సెలవు కావలసి వచ్చినప్పుడు ఒకరోజు ముందుగానే ప్రధానోపాధ్యాయులకు లేదా పైయాధికారులకు సమాచారం ఇవ్వాల్సి వస్తుంది. కానీ ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆరుగురు ఉపాధ్యాయులు ఒకేసారి తప్పియడం స్థానికంగా కలకలం రేపింది.ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వెంకటేశ్వర్



రావు,ఇచ్చిన సమాచారం ప్రకారం, ఆరుగురు ఉపాధ్యాయులు సెలవు పెట్టడం జరిగిందని అట్టి ఉపాధ్యాయులు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, మరియు ఉపాధ్యాయులు మంగళవారం ఉదయం మరొక్క ఉపాధ్యాయులతో సెలవు పత్రాలను పంపించారన్నారు.అదేవిధంగా ,8వ,9వ తరగతి విద్యార్థినిలతో హరిపిరాల గ్రామస్తులు వచ్చి తరగతి గదులలో రహస్యంగా మాట్లాడి, ఒక మనవి పత్రం రాసి ఇచ్చారన్నారు. అందులో పిల్లలను క్రమశిక్షణగా చూసుకుంటూ ఉపాధ్యాయులు కూడా క్రమశిక్షణతో నడవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు వారిని మానసికంగా వేధించడమే కాక, అసభ్యమైన మాటలతో మాట్లాడుతున్నారని విద్యార్థినిలు చెప్పారన్నారు. అదేవిధంగా విద్యార్థినిలతో ఉపాధ్యాయులు శారీరకంగా తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఇద్దరు ఉపాధ్యాయులపై ఆరోపణలు చేశారన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు కేవలం ఆడపిల్లలకు మాత్రమే ఆటలు ఆడిపిస్తున్నారని మగ పిల్లల వరకు ఆటలు ఆడిపించడం లేదని ఆరోపించారన్నారు.

**-ఆరోపణలు నిజమైతే చర్యలు తీసుకుంటాం..**

**-బుచ్చయ్య,మండల విద్యాధికారి..**

ఉపాధ్యాయుల పై వచ్చిన ఆరోపణలు నిజమైతే అట్టి ఉపాధ్యాయులపై విచారణ చేయడానికి జిల్లా విద్యాధికారి నుండి అనుమతులు తీసుకొని, విద్యాశాఖాధికారి పాఠశాల పర్యటన చేసి, విద్యార్థినుల నుంచి వివరాలు సేకరించి పరిస్థితి విషమించకుండా చర్యలు తీసుకుంటాము.

## ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని ఆకస్మికంగా

# తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ పాటిల్









**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తరంగాలు):** గిరిజన బాలుర గురుకుల పాఠశాల వసతి గృహమును జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. మంచినీటి ట్యాపులు లీకేజ్ నీకు గమనించిన కలెక్టర్ స్వయంగా టాప్ ను బిగించారు. డైనింగ్ హాల్ క్లాస్ రూమ్లు పరిసరాలు స్టోర్స్ వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారిని విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న అన్నం పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం వండటానికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని నాసిరకం నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. వసతి గృహం పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లు వసతులు నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట పాఠశాల హెడ్మాస్టర్ బద్రు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బడి బస్సుల భద్రత ఏది ...?






**-తొర్రూరు లోని ఆర్యబట్ట స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం**
**-విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం**
**-పట్టించుకోని అధికారులు**

**తొర్రూరు జనవరి 29 తరంగాలు న్యూస్**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల యజమానులు బస్సుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న వారు విద్యార్థుల భద్రతను మాత్రం గాలికొదిలేస్తున్నారు. ఏటా పాఠశాలలు పునఃప్రారంభమయ్యే సమయానికి వాహనాల అన్ని రకాల భద్రతలు చేయించుకోవాల్సిన వారు ఆ విషయాన్ని అసలు పట్టించుకోవడం లేదు.తొర్రూరు లోని పాఠశాలల యజమాన్యాలు కండిషన్‌లో లేని పాత బస్సులను రోడ్లపై తిప్పుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విషయంలో స్కూల్ యాజమాన్యం ఉదాసీనంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు బస్సుల్లో వచ్చిపోతుంటారు. ఇందుకు ఏడాదికి రూ. 8 నుండి10వేల బుస్స్ పిజులు వసూలు చేస్తున్నారు. ఆ వాహనాలు ఎంత భద్రంగా ఉన్నాయోనన్న ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొంది. నిబంధనల ప్రకారం పాఠశాలల యాజమాన్యాలు ఏడాదికి ఒకసారి బస్సున్ అన్ని రకాల భద్రతలు చేయించుకోవాల్సి వుంటుంది. ఆతర్వాతనే రోడ్లమీద తిప్పాలి.కానీ తొర్రూరు లోని అర్యబట్ట స్కూల్ బుస్స్ వెనుక భాగంలో ఉండే అందం పగిలి చాలారోజుల గడుస్తున్న కూడా ఇప్పటి వరకు అందం వేయించకుండ ఒక పరుధ కట్టి నడిపిస్తున్నారు.దీనితో పిల్లల తల్లి తండ్రులు మా పిల్లలు చిన్న పిల్లలు ఉన్నారు తెలిసి తెలియని వయస్సు వున్న పిల్లలు ను బుస్స్ లో పంపుతున్నాము ఒకవేళ పిల్లలు అడుతు పడుతూ బుస్స్ నుండి బయటకి చూసే క్రమములో బుస్స్ లో నుండి జారీ కిందపడితే మా పిల్లల ప్రాణాలకి బాధ్యులు ఎవరు అని పిల్లల తల్లితండ్రులు తీవ్ర బయందోళనకు గురౌతున్నారు. ఈ విషయంపై జిల్లా విద్యా అధికారుల స్కూల్ యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకోని పిల్లలకు భద్రత కల్పించాలని పిల్లల తల్లితండ్రులు కోరారు.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ...?**
స్కూల్ యాజమాన్యలు డ్రైవర్ ఫిట్‌నెసను కూడా చూడాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం డ్రైవర్‌కు 50 ఏళ్ల పైబడి వయస్సు ఉండకూడదు. కంటిచూపు సరిగా ఉందా, లేదా అనేది పరీక్ష చేయాలి. ఆరునెలలకు ఒకసారి డ్రైవర్‌కు అన్ని వైద్య పరీక్షలు చేయించాలి. ఆ రిపోర్టులను ఆర్టీఏ అధికారులకు చూపించాల్సి ఉంటుంది. కానీ అలాంటిదేమీ జరగడం లేదు అని పిల్లల తల్లితండ్రులు చెప్పుకొస్తున్నారు.

**స్కూల్ బస్సులో పాటించాల్సిన జాగ్రత్తలు ఇవీ..**
ప్రతి బస్సు వెనుక, ఎడమవైపు విద్యా సంస్థ పేరు, పూర్తి చిరునామా,సెల్‌ఫోన్ నెంబర్ అందరికీ కనిపించేలా కచ్చితంగా రాయాలి,బస్సుకు అత్యవసర ద్వారం తప్పని సరిగా ఉండాలి, దానిపై ఆ విషయాన్ని స్పష్టంగా రాయాలి,డ్రైవర్‌కు లైసెన్స్‌తోపాటు కనీసం ఐదేళ్లు బస్సు నడిపిన అనుభవం ఉండాలి. వయసు 50 సంవత్సరాలకు మించి ఉండకూడదు. ఎప్పటికప్పుడు డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిని గమనించాలి,బస్సులో ఒక సహాయకుడికి విధిగా నియమించాలి,బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల పూర్తి వివరాలు ఉండాలి,అగ్నిప్రమాద నివారణ పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలి,కిటికీలకు అద్దాలను ఏర్పాటు చేయాలి,పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోకూడదు.

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ



**కేసముద్రం, జనవరి 29, (తరంగాలు)** 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సందర్భంగా స్నాక్స్ కొరకు జడ్.పి.హెచ్.ఎస్ కోమటిపల్లి పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు రంగయ్య కుమార్తె డా.సట్ల సౌమ్యచందర్ తమవంతు సహాయంగా 2,000 రూపాయలు సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు పల్లిపట్టి వంటి స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రంగయ్య, రాజయ్య, నరేందర్ ,దయాకర్, బలరాం, పి ఈ టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన ట్రాఫిక్ పోలీసులు




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 29(తరంగాలు)**
ఖమ్మం : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ప్రజలలో చైతన్యం నింపిన ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులను ట్రాఫిక్ ఏసీపీలు శ్రీనివాసులు అభినందించారు.నెహ్రూ యువ కేంద్రం,ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలో ఉత్సాహంగా వారం రోజుల పాటు అవగాహన కల్పించిన విద్యార్థులకు ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటు చెసిన కార్యక్రమంలో ప్రశంస పత్రాలు అందజేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని,డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని,అలాగే మద్యం తాగి వాహనం నడపరాదని,ఫోర్ వీలర్స్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, అలాగే అత్యవసర వాహనాలకు దారి ఇవ్వాలని, ఎవరికైనా ఆక్సిడెంట్ అయిన వెంటనే అక్కడ ఉన్న వారు గాయపడిన వారిని హాస్పిటల్ కి పంపించి చికిత్స చేయించవలెనని పోలీసులకు లేదా 108కు సమాచారం ఇవ్వాలని అన్నారు. వేగం ను తగ్గించుకోవాలని, ఆటో లో ఎక్కువ మంది ప్యాసింజర్ లో నింపుకోకూడదని, రాత్రి వేళలో నిద్ర వచ్చినట్లయితే పార్కింగ్ ఏరియా లో వాహ్నాన్ని పెట్టి నిద్రపోవాలని సూచించారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు,ఆర్ ఐ సాంబశివరావు,ఎంవిఐ వెంకట రమణ, ఎ ఎం వి ఐ స్వర్ణలత,ఎస్సై రవి,నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్,కాలేజ్ ప్రిన్సిపల్ డా,,పద్మావతి,ఎన్ ఎస్ ఎస్ పీఓలు రామకుమార స్వామి,శ్యామలదేవి,షారుఖ్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## గొర్రెల కాపరుల సమస్యలను పరిష్కరించడంలో జిఎంపిఎస్ మంచి కృషి

**-జాయింట్ డైరెక్టర్ బాలకృష్ణ.**



**తరంగాలు జనవరి 29 చెన్నారావుపేట:**
గొర్రెల కాపరుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘంటజి యం పి ఎస్ఊ మంచి కృషి చేస్తుందని జాయింట్ డైరెక్టర్ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ బాలకృష్ణ అన్నారు.బుధవారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘంటజి యం పి ఎస్ఊ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించి నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అధ్యక్షతన జాయింట్ డైరెక్టర్బాలకృష్ణ,ఎంపీడీవో,స్థానిక అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వృత్తిదారులను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తూ,సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి సంఘం మంచి కృషి చేస్తుందని అభినందనలు తెలిపారు, గొర్రెల కాపరుల సమస్యలను మరింత అధ్యయనం చేసి సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నల్ల శ్రీవాణి, డాక్టర్ మంజిలాల్, హై స్కూల్ హెచ్ఎం జయ, గ్రామ పంచాయతీ కార్యదర్శి దెబ్బేట కృష్ణమరాజు, గ్రామ పశు వైద్యాధికారి డాక్టర్ రాధిక, మల్లారెడ్డి,కృష్ణవేణి గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం మండల కార్యదర్శి జక్క రవి, ప్రవీణ్ కుమార్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం నరసింహుల పేట నూతన మండల కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 29 (తరంగాలు)**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు మండల కమిటీలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీధర్ స్వామి జిల్లా అధ్యక్షులు బండారి వెంకటరమణ అధ్యక్షతన నరసింహుల పేట మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా అధ్యక్షులు బండి రమేష్. ప్రధాన కార్యదర్శిగా దుండిగని రామన్న. ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గోదే వీరన్న, తోట లాలయ్య.వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

## సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలు






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 29 (తరంగాలు)**
కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ గారి ఆదేశాల ద్వారా ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాల పైన బుధవారం జిల్లాలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిదిలోని ఎ.న్.ఎం లకు పట్టణంలోని పత్తిపాక రోడ్డు లో గల స్ధానిక ఐ ఎం ఏ హాల్ లో (ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ) శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాతా శిశు మరణాల రేటు తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం వివిధ పథకాలు మరియు కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని, ఎంసిఎచ్ పోర్టల్ వంటివి సంస్థాగత ప్రసవాలను పెంచడానికి దోహదం చేసిందని మాతృ మరణాలను తగ్గించగలిగామని పేర్కొంటూ దాదాపుగా 20 నుంచి 30% గర్భాలు అధిక ప్రమాద వర్గానికి చెందినవని ఈ శిక్షణ ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు తమ విధినిర్వహణలో నైపుణ్యాలను పెంపొందించుకొని హై రిస్క్ గా ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి సూచనలు సలహాలు అందించుటకు దోహదం చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆర్మాన్ సంస్థ శిక్షకురాలు డాక్టర్ సౌజన్య, టెక్నీషియన్ ప్రసాద్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, పురుషోత్తం, అరుణ్ కుమార్ సౌమిత్, శ్రీనివాస్, రాజ్ కుమార్, ఉమాకర్, అరుణ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ఈజీఎస్ సిబ్బంది



**చెన్నారావుపేట,జనవరి 29,తరంగాలు:**
రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చెన్నారావుపేట మండలంలోని ఈజీఎస్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈజిఎస్ మండల ఈసీ కిషోర్ మాట్లాడుతూ ఏపీఓ, ఆపరేటర్లకి 3 నెలల నుంచి జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నట్టు తెలిపారు. ఈజీఎస్మండల అధ్యక్షుడు గూగుల్ రమేష్ మాట్లాడుతూ జీతాలు రాక పిల్లల చదువులకు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. భార్య పిల్లలు రోడ్డున పడే పరిస్థితి కూడా ఏర్పడుతుందని కాబట్టి కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలను విడుదల చేయాలని ఎంపీడీవో శ్రీవాణికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసీ కిషోర్, ఈజిఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు రమేష్,ఏపీఓ అరుణ,కంప్యూటర్ ఆపరేటర్ శ్రీదేవి, కళ్యాణి, రాధమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు సురేష్,తిరుపతి,మోహన్, విస్లావత్ రాములు,కర్ణాకర్, వసంత,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకం





**-ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధి క్రాంతిజ్యోతి దినపత్రిక**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**
**-ప్రజలు మెచ్చే రీతిలో వార్తలు సేకరించడం లక్ష్యంగా పని చేయాలి**
**-కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**
**-నిర్భయంగా వార్తలు రాయడం క్రాంతిజ్యోతి పత్రిక ప్రత్యేకత**
**-కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్**
**-వైభవంగా క్రాంతిజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**
**-క్యాలెండర్ ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం**





**వర్ధన్నపేట,29జనవరి,తరంగాలు :**
నిత్యం ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న క్రాంతిజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు.బుధవారం హనుమకొండలోని కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి చేతుల మీదుగా క్రాంతిజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 20125 ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ క్రాంతిజ్యోతి దినపత్రిక వార్తలను ఎప్పటికప్పుడు చేరవేస్తూ ప్రజా సమస్యలు వెలికి తీస్తూ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందన్నారు.ఈ పత్రిక రానున్న రోజుల్లో ప్రజల మద్దతు మరింతగా కూడగట్టుకొని ప్రభుత్వం,ప్రజలు హర్షించేలా పని చేయాలని సూచించారు.

**-ప్రజలు మెచ్చే రీతిలో వార్తలు సేకరించడం లక్ష్యంగా పని చేయాలి**

**-కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

వర్ధన్నపేట పట్టణంలోని భారతీయ నాటక కళా సమితి ఆవరణలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్య అతిధిగా హాజరై క్రాంతిజ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతన బోర్డు సభ్యులు బాసాని చంద్రప్రకాష్,పద్మశాలీ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఎల్.ఎన్ దుస్సా శివశంకర్,వరంగల్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు బాల్నే శరత్ బాబు,హన్మకొండ జిల్లా అధ్యక్షులు చంద మల్లయ్య,రాష్ట్ర అధికార ప్రతినిధి కందగట్ల నరహరి,రాష్ట్ర కార్యదర్శి మార్త సారంగపాణి,బిట్ల రవి,గాడిపెల్లి రాజేశ్వర్ రావు, కందగట్ల సంజీవ,సిందం లక్ష్మీనారాయణ,పద్మశాలీ సంఘం వర్ధన్నపేట టౌన్ అధ్యక్షులు పెద్దూరి రాజకుమార్,మండల అధ్యక్షులు పాశికంటి రాంచందర్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**-నిర్భయంగా వార్తలు రాయడం క్రాంతిజ్యోతి పత్రిక ప్రత్యేకత**

**-కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్**

క్రాంతిజ్యోతి దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ లు ఆవిష్కరించారు.వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్,మంచాల రామకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు పులి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా కాంటెస్టెడ్ అభ్యర్థి తీగల రాకేష్ యాదవ్ లు పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తరంగాలు దినపత్రిక ఎడిటర్ గడ్డం నాగరాజు, వాస్తవం దినపత్రిక ఆర్సీ ఇంచార్జ్ సట్ల అనిల్, ఆంధ్రప్రభ దినపత్రిక ఆర్సీ ఇంచార్జ్ పసునూరి మురళి, యువజన కాంగ్రెస్ నాయకులు మడత ప్రశాంత్,విలాసారాపు వెంకట్,గోధుమల విక్రమ్,తూల్ల రవి,సూరారపు నిరంజన్,కొండేటి మధుకర్,ముంజ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.వైభవంగా క్రాంతిజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణక్యాలెండర్ ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం

క్రాంతిజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం నివాసంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను కుల్ల యాకాంతం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెఆర్ నాగారాజును కలిసిన పంతిని కాంగ్రెస్ నాయకులు

**ఐనవోలు,29జనవరి, తరంగాలు:**
వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగారాజును ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,గ్రామ పార్టి అధ్యక్షుడు మదురి మల్లేశం ఆధ్వర్యంలో పంతిని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల బొకే అందించి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు మడూరి మల్లేశం,సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్,బండి మహేందర్,సమ్మెట రాజు, దంసాని ఏల్లకుమార్,బండి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల దరఖాస్తులను
# త్వరితగతిన పరిశీలించాలి





-పీఎం కూసుమ్ పథకం లో సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు అనువైన భూములు గుర్తించాలి

-వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా తగిన చర్యలు చేపట్టాలి

-క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన మొక్కలను నాటాలి

-జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంపీవోలు సంబంధిత అధికారులతో సంక్షేమ పథకాల అమలు పీఎం కూసుమ్ పథకం వేసవిలో నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు ప్లాంటేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల దరఖాస్తుల ఆన్లైన్ లో ఇంకా నమోదు పూర్తి కానటువంటి గ్రామాల దరఖాస్తులను గురువారం లోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చర్ల 23, దుమ్ముగూడెం 23, అశ్వాపురం 3, మణుగూరులో 7, బూర్గంపాడులో 1 దరఖాస్తులు ఆన్లైన్ చేయవలసి ఉందని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో కొత్తగా వచ్చిన 3403 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పని దినాల కంటే ఎక్కువ ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 31లోపు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తప్పుగా బ్యాంక్ అకౌంట్ లో నమోదైనటువంటి 29 దరఖాస్తులను వెంటనే సరైన బ్యాంక్ అకౌంట్ నెంబర్లను నమోదు చేయాలని ఆదేశించారు.కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా వివరాలను అందించాలని తెలిపారు. ఆ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా అర్హులకు డిజిటల్ రేషన్ కార్డ్ మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పీఎం కూసుమ్ పథకం అమలులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండలంలో సబ్ స్టేషన్ వివరాలను తాసిల్దారులకు తెలియజేయడం ద్వారా వారు ఆ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని పీఎం కూసుమ్ పథకం క్రింద సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ స్థాపన చేయడం వలన 90 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. 3 కోట్ల పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తుందని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణ ద్వారా సంవత్సరానికి 50 లక్షల ఆదాయం మహిళా సమాఖ్యకు వస్తుందని తెలిపారు. ఏపీవోలు ఆసక్తి గల మహిళా సమాఖ్య సంఘాలను గుర్తించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఒక సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ ప్లాంట్ స్థాపనకు మన జిల్లాకు 150 ఎకరాల లక్ష్యం ఇచ్చిందని తెలిపారు. వేసవిలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పంచాయతీ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి లభ్యత నీటి సరఫరాలో సమస్యలను గుర్తించి పది రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గుత్తి కోయిల ఆవాసాలను, గిరిజన గూడెంలను ప్రత్యేకంగా గుర్తించడం ద్వారా వారికి త్రాగునీటి కొరత రాకుండా సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.హరితహారంలో నాటే మొక్కలు ప్లాంటేషన్ లక్ష్యాలు సాధించిన ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేటటువంటి మొక్కల ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్ప ముష్టి గింజలు తంగేడు మునగ సుబాబులు సిస్సు టకొామో మందారం తదితర మొక్కలను నాటడం ద్వారా గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్లాంటేషన్ లో ఎదిగిన మొక్కలను వెంటనే అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో నాటాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, సెర్ప్ పిడి నీలేష్, అడిషనల్ డిఆర్డిఓ రవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల
## రైతు భరోస్తా సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించాలి.

-సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్

-ఖమ్మం అర్బన్ తాసిల్దార్ కు వినతి ధర్నా




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 29(తరంగాలు)** ఖమ్మం : కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలలో నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని,వీటి మంజూరులో ఇందిరమ్మ కమిటీల రాజకీయ జోక్యం ఉండరాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు.బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు మేరకు మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నయా బజార్ సెంటర్ నుండి పీఎస్ఆర్ రోడ్డు మీదగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కు ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించింది.ఈ సందర్భంగా ఆవుల అశోక్ మాట్లాడుతూ ప్రజా పాలనలో లక్షలాది మంది పేదలు దరఖాస్తు చేసుకుంటే అధికారులు సర్వే అనంతరం గ్రామసభలో ప్రకటించిన లిస్టు అనేక తప్పుడు తడకలు ఉన్నాయని ఆయన అన్నారు వీటికి కారణం ఇందిరమ్మ కమిటీ లేనని విమర్శించారు ఇందిరమ్మ కమిటీలు అరకులని పక్కనపెట్టి అనర్హుల పేర్లు ప్రకటించడం జరిగింది అని గ్రామ కమిటీలలో చదివిన లిస్ట్ సర్వే నిర్వహించాలని ఆయన కోరారు పేదలు, అతినిరుపేదలైన ప్రజలకు నివాసం ఉండుటకు ఇండ్లులేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి,అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విధి విధానాలను పాటించడం లేదని ఫలితంగా అర్హులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలను అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు తమకు దగ్గరగా ఉన్న బంధు వర్గాలకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంజూరు చేసే విధంగా పైరవీలు చేస్తున్నారని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధం లేని పైరవీకారులు జోక్యం చేసుకొని పథకాలన అర్హులకు చెందకుండ చేయడం సరైనది కాదని,గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని, పైరవీకారులను గ్రామసభలలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు కే శ్రీను సత్తార్ కే శ్రీనివాస్ నరసింహారావు లెనిన్ జాస్మిన్ రామారావు శారద సుజాత వెంకటేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లాలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో 29 (తరంగాలు)** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కుష్టు వ్యాధిగ్రస్తులకు అందించిన విశిష్ట సేవలకు ప్రతీ సంవత్సరం జనవరి 30 గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని తలపెడుతున్న కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు స్పర్ష్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలు మరియు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాలను నిర్వహిస్తున్నామని లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలోని లెప్రసీ రోగులను ప్రేమతో ఆదరించాలని మరియు భారతదేశం నుండి ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని తద్వారా మన ఆశయం "బీట్ లెప్రసీ" నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. అందరికీ అవగాహన కల్పిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించాలన్నారు.జిల్లాలో లెప్రసీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గురించి తెలియచేస్తూ మరియు లెప్రసీ వ్యాధిగ్రస్తులు చికిత్స తీసుకోకపోతే అంగవైకల్యాలు సంభవిస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## స్టడీ మెటీరియల్,నీళ్ల ట్యాంక్ వితరణ

అందజేసిన చేసిన హిందీ ఉపాధ్యాయురాలు రమాదేవి





**చెన్నారావుపేట,జనవరి 29, తరంగాలు:** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తాగునీటి కొరకు వంద లీటర్ల సామర్థ్యం గల మంచినీటి ట్యాంకును, మరియు 38 మంది 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను హిందీ ఉపాధ్యాయురాలు రమాదేవి అందజేశారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి , పశుసంవర్ధక శాఖ వైద్యాధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ మంజీలాల్, పంచాయతీ సెక్రెటరీ కృష్ణంరాజు పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల దాతృత్వాన్ని డాక్టర్ బాలకృష్ణ కొనియాడారు. ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్న ఉప్పరపల్లి ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమన్నారు.హెచ్ఎం జయ మాట్లాడుతూ ప్రతి సబ్జెక్టు టీచర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్లు ఉచితంగా అందజేశారని, ఉపాధ్యాయులందరి సహకారంతో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగుల నిరసన



**జనవరి 29, తరంగాలు:రామన్నపేట,** మండల ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉపాధి హామీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీవో వెంకన్న మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నాలుగు ప్రభుత్వ పథకాలలో ఒకటైన ఆత్మీయ భరోసా అమలు చేయడంలో పండుగలను కూడా లెక్క చేయకుండా రాత్రింబగలు కష్టపడి పనిచేసిన తమను గుర్తించకుండా గత మూడు నెలలుగా కనీసం వేతనాలు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న జీతాలను ఇస్తూ ప్రతి నెల ఒకటో తేదీని వేతనాలు విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎస్ ప్రవీణ్ హరికృష్ణ సుచరిత మధు యాదగిరి ఉమారాణి నరేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల ఎన్నికల హామీలు నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పై సినిమా షూటింగ్ పోస్టర్ ఆవిష్కరణ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 29 (తరంగాలు)**

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యఅతిథి డోలి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా పోస్టర్ ఆవిష్కరణ. దొడ్డి కొమురయ్య మరణంతో 3000 గ్రామాలకు విముక్తి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపకానికి కారణమైన యోధుడు గ్రామాల్లోని వెట్టిచాకిరి నిర్మించిన గొప్ప చరిత్ర కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జ్ఞాపకార్థం సినిమా రూపంలో వారి చరిత్రను తీయడం చాలా అభినందనీయమని నేటి అన్ని ప్రజాసంఘాలు కుల సంఘాలు అలాంటి మహానుభావుల ఆశయ సాధనలో పనిచేసి దళిత బహుజన, అణగారిన వర్గాలకు న్యాయం చేయడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని,ఈ సినిమా కొరకు పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకున్న కథ రచయిత స్క్రిన్ ప్లే దర్శకుడు ఎం సేనాపతి (సాయిబాబు) టీమ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఈ సినిమా సక్సెస్ కొరకు ప్రజలందరు సహకరించి సినిమా ఆదరించాలని ఇంకా చాకలి ఐలమ్మ,కొమరం భీం, ఆది జాంబవంతుడి లాంటి ఇంకా అణగారిన వర్గాల సినిమాలు తీసి వారి త్యాగాలను నేటి తరానికి గుర్తుకు చేసే విధంగా నిర్వాహకులు ప్రదర్శించాలని ఈ సినిమా విజయవంతం కావాలని మనసారా కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమనికి ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ ప్రసాద్. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ సీనియర్ నాయకులు కొంద్ర ఎల్లయ్య అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు దైద భద్రయ్య, మందుల సామేలు గుంజ హనుమంతు దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు నాసర్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ బీసీ సంఘం నాయకులు మురళీధర్ స్వామి బండారి వెంకటరమణ ఇనుగుర్తి సుధాకర్ దుడ్డెల రామ్మూర్తి బిక్షపతి మాదిగ సైదులు మాదిగ తోట లాలయ్య గుదే వీరన్న నాగలక్ష్మి వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తా

**-ఎమెల్సీ శంభీపూర్ రాజు**




**కుత్బుల్లాపూర్ జనవరి 29 (తరంగాలు)**

మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించాలన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. టి-మీడియా వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

## కురుమల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేయాలి

**-కురుమ సంఘం అభివృద్ధి అధ్యక్షుడు కర్రే ఘట్టయ్య**



**దేవరుప్పుల జనవరి 29 (తరంగాలు)**

కురుమల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వెయ్యాలని కురుమ సంఘం అభివృద్ధి అధ్యక్షుడు కర్రై ఘట్టయ్య అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఘట్టయ్య , కర్రే నాగరాజులు మాట్లాడుతూ రాజకీయంగా,ఆర్థికంగా కురుమలు వెనుకబడి ఉన్నారన్నారు. జనాభా ప్రాతిపదికన ,రాజ్యాంగ బద్దంగా కురుమలకు రావల్సిన వాట దక్కడం లేదన్నారు. కురుమ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు శ్రీశైలం,శ్రీనివాస్, నాగరాజు,భిక్షపతి,శ్రీశైలం,శ్రీనివాస్,రామ నర్సయ్య, మల్లయ్య, సోమయ్య,కిష్టయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు.

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**

**-కొత్వాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 29(తరంగాలు)**

గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను నెరవేరుస్తూ సంక్షేమ పథకాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈటీవల చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ భరోసా,రేషన్ కార్డు పంపిణీ,ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను పంపిణీ చేస్తున్న దానికి కృతజ్ఞతగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.పాల్వంచ మండలం పరిధిలోని తొగ్గూడెం గ్రామంలో అక్కడ గిరిజనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రైతు భరోసా కింద మొదటి విడతగా రూ.6000,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 6000 రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ అయిందన్నారు.గతంలో రైతులు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ పంపిణీ చేశారన్నారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రజలందరూ మద్దతుగా ఉండాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కీసర రామ్మూర్తి,భూక్య గిరిప్రసాద్, కొండం పుల్లయ్య,బాదర్ల జోషి, మాలోత్ నంద నాయక్,చౌగాని అప్పారావు,బాలాజీ,వెంకట్రెడ్డి కుమార్,బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## తరంగాలు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలి





**తరంగాలు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మ రెడ్డి**

**మిర్యాలగూడ ఆర్సి,29జనవరి,తరంగాలు:**

అనతి కాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందుతున్న తరంగాలు దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తరంగాలు జాతీయ దినపత్రిక మిర్యాలగూడ ఆర్సి రిపోర్టర్ చంద్రమౌళి, అడవిదేవులపల్లి రిపోర్టర్ అజయ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మ రెడ్డి తరంగాలు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్రికలలో కథనాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజలకు సమాజంలో జరుగుతున్న వాటిపై తెలియజేసే బాధ్యత తమపై ఉందన్నారు. అనంతరం తరంగాలు దినపత్రిక యాజమాన్యానికి, బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, కోట విజయ్ కుమార్(జె ఏ సి )ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్, నామిని శ్రీకాంత్, దైద కిరణ్ కుమార్, హరి తదితరులు ఉన్నారు

## తరంగాలు జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

**మిర్యాలగూడ ఆర్సి, 29జనవరి, తరంగాలు:**

తరంగాలు దినపత్రిక మిర్యాలగూడ ఆర్సి రిపోర్టర్ చంద్రమౌళి, అడవిదేవులపల్లి రిపోర్టర్ అజయ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ చేతుల మీదుగా తరంగాలు జాతీయ దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించారు.

